ఆ తర్వాత ఏం జరిగింది?

బమ్మిడి జగదీశ్వర రావు

నాగది అంతా చీకటిగా ఉంది. చీకటిని ఛేదించడానికి ప్రయత్నించి ఓ క్రొవ్వొత్తి నా ముందే ఆత్మాహుతి చేసుకుంది.

ఆలోచనలు ఆరిపోని నిప్పురవ్వల్లా ఉన్నాయి. గుండుసూదులు గ్రుచ్చినట్లుగా శిరోభారం అధికమయింది. కళ్లు ఆవిరిని చిమ్ముతూ -పుసులు కడుతున్నాయి. కడుపులో ఆకలి ఎక్కువయి అకతాయిగా ప్రేవుల్ని మెలిత్రిప్పుతూంది.

ఆ స్థితిలోనూ అమ్మ గుర్తొస్తోంది నాకు. గూట్లో మినుకు మినుకుమని వెలిగే దీపంలా గుడిసెలో అమ్మ.....పాపం..... ఒంటరిగా.....ఏం చేస్తుంటుంది? తన గురించే ఆలోచిస్తుంది! ఈ పూట అన్నం తిందో....లేదో!? "నా కెందు కుర్రా.... ఒక్కదాన్ని నా గురించి ఎందుకు వండుకోవాలి? తింటేటి.... తినకపోతేటి.... ఒక్కపూట మానేస్తే సచ్చిపోతానూ? అంతవేగరం సావువస్తాదట్రా...." అమ్మ మాటలు జ్ఞప్తికి వస్తున్నాయి.

న్నేను వయసులో ఉన్న వాణ్ణిగాని ఓ పూట భోజనం లేకపోతే భరించలేకపోతున్నాను. మరి అమ్మ..... ఆకలికి, ఒంటరితనానికి అలవాటు పడిపోయింది. ముసలితనపు ముంగిట్లో ముడుచుకు కూర్చున్న తల్లి గుర్తొచ్చేసరికి అప్రయత్నంగా కనుకొలకుల్లో కన్నీళ్లు ఇమడలేకపోయాయి.

".......ఏమయ్యా! రాజా... ఎంత సేపట్నుండి పిలిచేది? ఈ లోకంలో ఉన్నావా అసలు..... అసలు చీకట్లో కూర్చున్నావేమిటా అనుకున్నాను. ఇంటి తలుపులు తీసి లైట్లు వేస్తే వెలగటం లేదేంటి? అందరికీ కరెంటు ఉంది. ఏమయిందయ్యా" కసురుకున్నట్లు అడిగాడు ఇంటి ఓనర్.

'ఆ.....' అంటూ లేచి నిలబడ్డాడు. సమాధానం ఏం చెప్పాలో తెలియడంలేదు. గొంతు పెగలడంలేదు.

"ఏమయ్యా దెయ్యం పట్టినట్లు పలకవూ ఉలకవూ... ఏమయ్యింది" గద్దించింది ఇంటి ఓనర్ భార్య.

"ఫీ.....ఫ్యూజు....కరెంటు ఫ్యూజు తీసేసారు...." పొడిపొడిగా అన్నాను.

"ఏంటి ఫ్యూజు తీసేసారా..... వందరూపాయలు కరెంటు బిల్లు కట్టమని ఇచ్చేగా ఊరెళ్లాను" ఆశ్చర్యంగా అడిగాడు ఓనర్.

"అది.... అది...." చెప్పబోయాను.

"ఆ..... ఆ వంద ఖర్చెట్టేసావా? ఏం చేసావు.... అసలు మా ఆయుంద బుద్ధితక్కువ.. ... లేకపోతే నీకు అప్పజెప్పడమేటి" విరుచుకు పడింది వాళ్ళావిడ.

"మా అమ్మకి బాగోలేదంటే.....వంపించా" అన్నాను మెల్లగా.

"అబ్బో కొత్త ప్లేటా..... ఇప్పటికే నీ రూమ్ రెంట్ ఈ నెలతో మూడునెల్లు కట్టాలి. దానికి తోడు ఈ వందరూపాయలు వడ్డీయా....." అయన నిలదీసి మరీ అడిగాడు.

"రోడ్డునపోయే ప్రతి వెధవనీ నమ్మొద్దని నెత్తినోరు కొట్టుకున్నాను. విన్నారా? లేదే, చెవి కోసిన మేకలా అరుపేంటే.... అన్నారు. అద్దె ఇల్లనుకొన్నాడో సత్రమనుకున్నాడో ప్రతి అడ్డమయిన వెధవా...." ఆవిడ మాటలు విసిరేస్తోంది.

"అలా మాట్లాడకండి" అని మాత్రమే అనగలిగాడు.

"మరెలాంటి మాటలు మాట్లాడాలి. ఎందుకొచ్చిన రోషమయ్యా. నాల్రోజుల్లో రెంటు డబ్బులు, ఫీజు డబ్బులు చెల్లించి ఇల్లు ఖాళీ చెయ్యకపోయావో పోలీసు రిపోర్టు ఇస్తా' ' హెచ్చరించి వెళ్లాడు ఓనర్. వాళ్లావిడ ఇంకా తిట్టి పోస్తూనే ఉంది. మరో నలుగురు పోగయి నన్నే తిట్టిపోసారు.

ఆ రాత్రి మంచినీళ్లు నా ఆకలి ప్రేవుల్ని తాత్కాలికంగా చల్లార్చగలిగాయి.

తెల్లవారింది. ముఖం కడుక్కొని రోడ్డుకేసి నడిచాను. ఓ బార్బర్‌షాపు ఎదురుగా అగాను. నా కళ్లు నాకు తెలియకుండానే వెదుకుతున్నాయి.

"కటింగ్ విత్ సేవా, లేక ఓన్లీ సేవా" షాపు ఆయన నన్ను చూస్తూ అడిగాడు. చెంపలు గడ్డం తడుముకున్నాను. ముళ్లల్లా పెరిగిన గడ్డం చురుక్కుమంటూ గుచ్చుకుంది.

"ఏమీ వద్దు.....పేపరు చదువుదామని" లేని నవ్వు లాంటి దాన్ని ముఖంలోకి తెచ్చుకుంటూ అన్నాను.

"ఏమిటో బాబు, ఇన్నాళ్లు పేపర్లూ, పుస్తకాలు చదవటానికి గ్రంథాలయాలూ గట్రా ఉండేవి. ఇపుడు చదవాలంటే బార్బర్‌షాపులూ..... కిళ్లీ కొట్టులూ ఎతుక్కోవాల్సి వస్తోంది. గవర్నమెంటోళ్ళు పేపరు రేటు కూడా పెంచేసారు. అయినా ఇపుడు ఏ ఊర్లోనన్నా బార్లుంటాయి.... క్లబ్బులుంటాయి-సారా దుకాణాలుంటాయి. కాని లైబ్రరీలు ఎందుకుంటాయి. ఆటివల్ల గవర్నమెంటుకేటి లాభం" సుదీర్ఘంగా ఆ షాపు ఆసామి అన్నాడు.

ఆయన మాటల్లోని వాస్తవం గమనించకుండా పేపరంతా గబగబా వెతికి చూసాను. చదివాను. మరోసారి గమనించాను. లాభంలేదు. ఎక్కడా కనిపించలేదు.

"ఏటి బాబు అంతగా చూస్తున్నావు, పరీక్షల ఫేసు ఫేల్టు వచ్చిందా?" అడిగాడు షాపాయన.

"అది కాదండి..... బ్యాన్ ఎత్తేసారేమోనని....." చల్లబడిపోయాను.

"ఏటయ్యా కలగాని కన్నావేటి.. లేపోతే బ్యాన్ ఎత్తడం జరిగిపోగల్దు. ఉద్యోగం వచ్చి గల్దు" అంటూ నవ్వా

డాయన.

క్షవరం చేసుకోవడానికొచ్చిన మరో యువకుడు కల్పించుకొంటూ "పద్దెనిమిదేళ్ళకే ఓటు హక్కు ఇచ్చారు గదా" అన్నాడు నవ్వుతూ.

"ఇస్తారు.....ఇస్తారు పద్దెనిమిదేళ్లకి ఓటుక్కు ఇస్తారు గాని నలభై ఏళ్లైనా ఉద్యోగాలివ్వరు. ఉద్యోగం ఇస్తే గవర్నమెంటోడుకి డబ్బ్యా ఖర్చు.... ఓట్లన్నావా పైసా ఖర్చు లేనిది. పైగా ఆ ఓట్లేసుకొని నాయకులైపోయి నాయాళ్లు మన నెత్తినెక్కి కూర్చుంటారు" ప్రసంగం ఇచ్చినట్లు చెప్పాడు బార్బర్‌షాపుగల ఆయన.

ఇందాకటి కుర్రాడు మళ్లీ అన్నాడు. "సోదరా..... బ్యాను హాళ్ళెత్తరు. ఎత్తినా మనలాంటోళ్ళకి ఉద్యోగాలు రావు. లంచం.... రికమండేషన్ అన్నావా....అవి ఉంటె పైకొస్తావ్. ఎందుకంటె నేనను భవంతో చెపుతున్నాను."

"ఏం అబ్బాయిగా నీకీ రోజుతో (వయోపరిమితి) ఏజ్‌గాని దాటిపోతోందా, నాకూ అలానే పుణ్యకాలం కాస్త గడచిపోయింది. ఏడేళ్ళైనా బ్యాన్ ఎత్తలేదు" నడి వయస్కుడు నాతో అంటూ షేవింగ్ పని పూర్తిచేసుకున్నాక చైర్లోంచి దిగాడు.

'వస్తానండి' అంటూ వాళ్ళ దగ్గర సెలవు తీసుకొని అక్కడి నుండి కదిలాను.

"నిజమే నాకు ముప్పైఐదేళ్ళు దాటిపోయాయి. ఇక ఎంప్లాయిమెంట్ న్యూస్ కోసం... ఏవన్నా ఆ పర్ట్యూని వస్తాయని పత్రికలకు ప్రాకులాడవలసిన పని ఇంకలేదు. నా మీద నాకే జాలివేసింది. నాన్న ఎలా ఉంటాడో నాకు గుర్తులేదు. అమ్మే అన్నీ అయి ఉన్న పొలం అమ్మేసి కూలి డబ్బులతో డిగ్రీ వరకు ఈడ్చుకొచ్చింది. నేను కష్టపడలేనని.... చదువుకుంటె మంచి ఉద్యోగం వస్తుందని..... నేను సుఖపడతానని.. .. సుఖపెడతానని ఎన్ని ఆశల పొదరిళ్లు కట్టుకుందో? ఈ పల్లెటూర్లో పొలం పని నువ్వేం చేస్తావని చదువయిపోయినా బస్తీలోనే బ్రతకమంది నా పిచ్చితల్లి!

అమ్మ అనుకున్నట్లు చదువుకోగానే ఎవరుజ్జోగం ఇచ్చేస్తారు. నా లాగ ఎందరో? మొదటినుండి కష్టపడ్డాను కాదు. ఇపుడు కష్టపడదామంటే చేత కాదు. "చదువుకున్నోడివి నువ్వేం కూలి పనిచేస్తావ్...." ఒకరిద్దరు ముఖం మీదే అన్నారు. ఓ కాంట్రాక్టర్ దగ్గర రోజుకి పదహారు రూపాయలకూలికి కుదిరితే- నెలయ్యేసరికే నీవు పనికిరావు పొమ్మన్నాడు. తరువాత టైపిస్టుగా వెతకగా వెతకగా దొరికింది. అది మరో మూడు నెల్లకే

ఊడిపోయింది. వాళ్ళ "రెలిటివ్"ని నా స్థానంలో వేసుకున్నారట.

వ్యాపారం చేద్దామంటే పెట్టుబడిలే దాయె. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్‌కీ నే అప్లై చేసి బ్యాంకులు చుట్టూ తిరిగాను. పస్తులు.... పడిగాపులూ పడ్డాను. ఆఖరి క్షణంలో బ్యాంకుమానేజరు, ఫీల్డు ఆఫీసరు వాళ్ళ కులపోడికి పట్టం కట్టారు. నన్ను ఇంకోసారి చూద్దాం అన్నారు. అడిగితే వాగ్యుద్ధం తప్ప వరం దక్కలేదు. వాళ్ళకి మేపలేక విసుగుపుట్టి ఆ ప్రయత్నమూ విరమించుకున్నాను.

ఇప్పుడు ఏ పనీ లేక వీధిన పడ్డాను. నాలుగు నెల్లయినా నయాపైసా అమ్మకి పంపలేదన్న తరుణంలో ఇంటిఓనర్ కరెంటు ఫీజు డబ్బులు ఉపయోగపడ్డాయి.

ఆ రోజు కూడా నాకెక్కడా పని దొరకలేదు. రెండ్రోజులుగా అలముకున్న ఆకలి శరీరానికి సహకరించకుండా మరింత నీరసింపజేస్తోంది.

అప్పుడే..... మెరుపు మెరిసినట్టు
ఎలక్షన్లు..... ఎలక్షన్లు.......
ప్రకటించడం..... అనేక పార్టీలు రంగంలోనికి దిగాయి.

ఇన్నాళ్లు లేనిది ఇప్పుడు దేశానికి సేవ చేసేస్తామంటూ గొంతు చించుకు అరుస్తున్నారు నాయకులు. నన్ను గెలిపించి చూడండి అని తమ ఓటు భక్తిని వెలిబుచ్చుకుంటున్నారు. కులాలు గ్రూపులు తయారయ్యాయి. మతాలు మతతత్వాన్ని రెచ్చగొడుతున్నాయి. పార్టీ జెండాలు ఎగురుతున్నాయి. మైకులు పగులుతున్నాయి. ఆటోలు టాక్సీలు హోరెత్తిపోతున్నాయి.

ఆ తర్వాత ఏం జరిగింది?

ప్రజల కర్ణభేరిలు పగిలిపోతున్నాయి.

నాకిదంతా చాలా చికాకును, అసహ్యాన్ని కల్గిస్తున్నాయి. రూమ్ చేరుకున్నాను. చాపమీద చారగిలబడ్డాను. సాయంత్రమయ్యింది. పిల్లలు వీధిలో ఆడుకుంటున్న గోల విన్పిస్తోంది. ఆకలి దంచేస్తోంది.

ఇంతలో ఓ కుక్క రొట్టెముక్కతో పరిగెత్తుకువచ్చింది. ఆ రొట్టెను నేలపై పడేసి అటూ ఇటూ చూసింది ఎత్తుకొచ్చానని ఎవరేని వెంటపడ్డారేమోనని. వెంటనే నే పరుగున వెళ్లేసరికి- కుక్క రొట్టెను వదలి భయంగా పరిగెత్తి కాస్త దూరం వెళ్లి నిల్చుంది. నేను ఆత్రంగా ఆ రొట్టె నందుకొని ముక్క తుంపి నోట్లో ఆబగా పెట్టుకొని నమిలాను. ఆ కుక్క నా దగ్గరగా వచ్చి తోకూపుతూ "కూకూ"మంటూ ప్రదక్షణాలు చేస్తుంటే దాని ఆకలిబాధని గ్రహించి ఆ రొట్టె ముక్క దానికే పడేసాను. అది ఎంతో ఆనందంగా తోకూపుతూ రొట్టె తిని నన్ను నాలుకతో రెండుసార్లు నాకి పరుగుతీసింది.

మళ్లీ చింకి చాపమీద చారగిలపడ్డాను. ఆలోచనలకీ ఆకలికీ మధ్య అలసిపోయిన శరీరం నాకు తెలియకుండానే అదుపు తప్పింది. దాంతో నిద్రలోకి జారుకున్నాను. మెలకువ వచ్చి చూసేసరికి తెల్లవారిపోయిందన్నట్లుగా సూర్యుడు తన కిరణాలను సాక్షిగా ప్రసరింపజేస్తున్నాడు.

మళ్లీ నాలో బెంగ...వేట...బ్రతుకతలో పాత పేజీల్లాగున్నాయి. ఇంటి ఓనరు వచ్చి పిలిచాడు.

"ఏమయ్యా, ఇంట్లో వాళ్లు ముడుచుక్కూర్చుంటే కడుపునిండిపోతుందా? లేక కడుపు మంటారిపోతుందా? ఎలాగు ఎలక్షన్లు వచ్చాయి. ఈ నెలరోజులూ ఉపయోగించుకున్నావంటె చేతికి డబ్బు అందొస్తుంది" అన్నాడు.

నేను మౌనంగా ఆయన ముఖంవైపు చూసాను.

"అదేనయ్యా కేన్వాసింగ్...అరిస్తే రోజుకి ఇరవై పాతిక దాకా వస్తుంది. ఆటోలు టాక్సీలు ఉన్నోళ్లకి అదృష్టమే అనుకో. మరి ఏమీలేని నీలాటోడికి గొంతుందిగా, పార్టీ తరుపున పాల్గొనడమే. అలా అయితే నాతో ఇప్పుడురా...." ఓనరు మాటలు విన్నాను. కాని నాకు మనస్కరించలేదు.

"ఏంటటా..." ఓనర్ ప్రశ్న.

"...సారీ...సారి...సర్" అన్నాను.

"అమ్మో తడితక్కువయే తాటి కమ్మలింట్లో ఉన్నావు గాని లేకపోతేనా తాజమహల్‌లో ఉండాల్సినోడివి." అంటూ చీత్కారంగా ముఖంపెట్టి వెళ్లిపోయాడు ఇంటి ఓనర్.

ఆ రోజు ఆలోచనలకీ ఆకలికీ అంతు లేకుండా పోయింది. ఓనర్ మరో రెండ్రోజులే రెంట్ కట్టడానికి టైమ్ ఉందని హెచ్చరించి వెళ్లాడు.

మూడోరోజు తెల్లవారుతుండగా ఓనర్ దగ్గరకు వెళ్లి 'ఏమండీ మీరు చెప్పినట్టు చేస్తాను. కేన్వాసింగ్‌కు వస్తాను' చెప్పాను తలదించుకొని. ఆయన ముఖ కవళికల్ని వెతకటానికి నే ప్రయత్నించలేదు. ఆయన మాత్రం నా ముఖ కవళికల్ని గమనించే ఉంటాడు.

ఓగంట తర్వాత ఆయనతో వెళ్లాను. నన్ను పరిచయం చేసాడు. 'సాయంత్రం డబ్బులిస్తా, ముందు వేనెక్కు, టౌన్‌షిప్ అంతా తిరిగి కేన్వాసింగ్ చేసి రావల్లె' చెప్పాడు ఆ పార్టీ పెద్ద మనిషి.

వేన్ ఎక్కాను. ఆ వేను వెనకాతలో ఉన్న మందలో నేనూ కలిసిపోయాను. వాళ్ల గొంతులతో నా గొంతూ కలిపాను. ఒకడిని 'జై' కొట్టాను. ఒకడిని ఛీ కొట్టాను.' అచ్చం గొర్రెల్లా... ఒక వ్యక్తిని బట్టి మరొకడు అనుసరించాడు. నేనూ వాళ్లలో ఒకడ్ని అయ్యాను. ఎదు

ఏమండీ... ఏం మళ్లీ మీ మేనేజరు నోరు జేసుకున్నాడా..?



రుగా మరో పార్టీ. వెంటనే బూతులు ప్రారంభమయ్యాయి.

ఆ పక్షం- ఈపక్షం...వాద ప్రతివాదాలకే దిగి కలియబడబోయే సరికి పోలీసులు సమయానికి ఆపువేసారు.

అప్పటికే మాలో కొందరికి స్వల్ప గాయాలు తగిలాయి. చాలా సేపటికి గాని ఆ పార్టీలు విడివడి ఎవరి దారిన వారు వెళ్ళగలిగేరు.

మధ్యాహ్నం హోటల్లో మెతుకులు.... సాయంత్రానికి బీడిముక్కలు... అందరితో పాటు నేనూ ఊదెయ్యగలిగినా చీకటి పడేసరికి మందు (మద్యం) సేవించాలని నాతోటోళ్ళు పట్టుబట్టినా నాకు మనస్కరించలేదు.

ఇంటికెళ్ళిపోదామనే ఉద్దేశ్యంతో పార్టీ పెద్దమనిషి దగ్గరికి వెళ్లాను. ఎదురుగా దోషిలా నిలబడ్డాను.

"ఏటీ డబ్బులా ఈరోజు పొలిక్కా, మరో రెండ్రోజుల అడ్వాన్సు యాఖై మొత్తం మీ ఇంటోన్ను వచ్చి తీసుకువెళ్ళాడు. ఇక నువ్వెళ్ళు, రేపు మాత్రం తెల్లవారే వచ్చెయ్యాలి" చెప్పాడు డబ్బులు పంచే పార్టీ మనిషి.

అక్కడి నుండి రూమ్ చేరుకున్నాను. నే చేస్తున్నది తప్పో ఒప్పో ఆలోచించకుండా ఎన్నిరోజుల్లో ఇంటద్దె తీరుతుంది. అమ్మకి పంపించడానికి ఓ వంద యినా మిగులుతుందా? అన్నదే తలపుకు వస్తోంది....మరి నా పరిస్థితి పర్లేమో,

ఎప్పుడో మధ్యాహ్నం అనగా తిన్న హోటల్ మెతుకులు అరిగిపోయాయి. నే నిద్రలోకి జారిపోయాను.

రోజూ కేన్వాసింగ్‌కు వెళుతున్నాను. రోజు రోజుకి ఎలక్షన్లు దగ్గర పడ్డకొలది వాతావరణం ఉద్రిక్తమౌతోంది. ఇంకా నాల్రోజుల్లో ఎలక్షన్ల ప్రచారఘట్టం ముగుస్తుందనగా ఇంటి ఓనర్ బాకీ పూర్తిగా తీరిపోయింది. ఇప్పుడు కాస్తంత తృప్తిగా ఉంది. ఈ నాల్రోజులు కష్టపడితే నాలుగు డబ్బులూ నా చేతిలో ఉంటాయి. ఊరు పోయి అమ్మని చూసిరావచ్చు.

ఆరోజు పార్టీ పెద్దమనిషి కొందరిని చాటుగా పిలిచాడు. నన్నూ రమ్మన్నాడు. "చూడండిమన పార్టీ గెలిచే అవకాశం లేనట్టుగా కన్పిస్తోంది. అందుకే పీలుచూసుకుని ఆ ఇండిపెండెంట్‌ని లేపెయ్యండి. ఒక్కొక్కరికీ వందేం ఖర్మ వెయ్యేసి ఇస్తాను. కాని ఇది సీక్రెట్‌గా

ఎత్తైన 'గేట్‌వే'

మనదేశంలో ఎత్తైన 'గేట్‌వే' బులంద్ దర్వాజాట. ఆగ్రాకు 40 కిలో మీటర్ల దూరంలో వున్న ఫతేపూర్ సిక్రీలో యిది వుంది. ఈ గేట్‌వే ఎత్తు 53.5 మీటర్లు. ఇంతకీ దీన్ని కట్టించింది అక్బర్ అని ఎంత మందికి తెలుసునంటారు?

జరిగిపోవాలి" అంటూ విషయం చెప్పాడు.

నాకయితే ఆ మాటలు వినగానే వొళ్ళు జలదరించి పోయింది. ఆ ఇండిపెండెంట్ ఊర్లో లేడన్న వార్త తెలిసి ఆ మర్డర్‌ని రెండ్రోజులు వాయిదా వేసారు. నా కసహ్యంగా అంతుచిక్కకుండా ఊబిలో కూరుకుపోతున్నానేమో అనిపిస్తోంది. ఆ రాత్రి కంటిమీద కునుకు లేకుండా పోయింది. వాయిదా పడ్డ రెండ్రోజులు ఆలోచించడానికి చాలవేమో!'

ఆ మరుసటి రోజు తెల్లవారి తలుపు చప్పుడైతే తీసి చూస్తే ఓనర్‌గారి భార్య ఎదురుగా నిలుచుంది.

ఏమిటన్నట్లుగా చూసాను.

'ఓసారి మా ఇంటికి రా నీతో మాట్లాడాలి' అమె మాట మేరకు ఆమె వెనుకే నడిచాను.

అడగకముందే చెప్పింది. ఇంట్లో ఎవ్వరూ లేరని.

నాకయితే ఏమిటో అంతుచిక్కటం లేదు. కుర్చీ చూపిస్తూ కూర్చోమంది. కూర్చున్నాను. మౌనంగా కొన్ని క్షణాలు మరలిపోతున్నాయి.

"ఎలా ఉంది ఎలక్షన్ల రభస? ఆ.... ఎలా ఉంటే అలా ఉండనీ కాని అసలు విషయం చెపుతాను...నీవు కేన్వాసింగు కెళ్లిన పార్టీకి ఎకస్ పార్టీగా నిలబడినోళ్లు మా చుట్టాలే. అయితే చెప్పేదేటంటే.... సాయంత్రం పూట ఆ కేన్వాసింగు నుంచి వచ్చి దీనికి ఈ పార్టీకే కేన్వాసింగ్‌కు వెళతావు. సాయంత్రం నుంచి రాత్రి ఓ పద్దాక చేస్తే చాలు. రెండు వైపులా డబ్బే. అయినా నిన్నెవడు ఇంతమందిలో గుర్తుపడతాడు. అవకాశమున్నప్పుడే ఉపయోగించుకోవాలి. నీకే ఎందుకు పిలిచి చెప్తున్నానంటే చాకులాంటి కుర్రోడివని విన్నాను గనుక. సాయంత్రం అలా అయితే ఓ కుర్రాడు వస్తాడు. అడితో వెళ్లు" ఆమె దీర్ఘంగా చెప్పింది.

ఆలోచించాను. బాగానే ఉంది ఐడియా. ఆరోజు అపార్టీ ఆ కేన్వాసింగు నుండి వచ్చి ఈ పార్టీ కేన్వాసింగుకు వెళ్లాను. ఎంత ఇంకా మూడు రోజులే కదా ఎంత కష్టపడ్డా అనుకున్నాను.

ఆరోజు రాత్రి రెండో పార్టీకి కాన్వాసింగు చేసి వస్తున్నాను. వీధిలో లైట్లు వెలిగి ఆరుతున్నాయి. చీకటి చీర అరబోసుకొని ఉంది ఆకాశం.

ఇంతలో....

ఊహించని రీతిలో కొందరు నన్ను చుట్టుముట్టారు. వాళ్లని ఆ మసక వెలుగులో పోల్చుకోలేక పోయాను. "ఏరా మా పార్టీకి కేన్వాసింగు చేసి మా డబ్బు తిని ఇప్పుడేమో ఆ ఎకస్పార్టీవాడితో చేయి కలుపుతావా? అసలు అడ్ని లేపెయ్యమన్న రోజు నుంచి నీ ప్రవర్తనలో మార్పు ఈళ్లంతా చెప్పడమే కాదు నే చూస్తూనే ఉన్నాను" అతని మాటలు పూర్తయ్యాయోలేదో..... నా వంటిపై చైనులు... రాడ్లు...బ్లేడులు అచ్చులు తేలాయి.

"ఆగండి" అన్న పార్టీ పెద్ద మాటతో దాడి ఆగింది.

క్యాన్సర్ ఔషధంతో రక్తహీనతా వ్యాధికి చికిత్స!

తీవ్రమైన 'లుకేమియా' వ్యాధి (బ్లడ్ క్యాన్సర్) చికిత్సకు 15 ఏళ్ళుగా వినియోగిస్తున్న 'హైడ్రోజా రియా' అనే ఔషధం 'సికిల్ సెల్ అనీమియా' అనే రక్తహీనతకు సంబంధించిన ఒక అనువంశిక రుగ్మతను నివారించడంలో సైతం సమర్థంగా పని చేస్తున్నట్టు అమెరికన్ శాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్నారు.

'సికిల్‌సెల్ అనీమియా' అనే జన్యు సంబంధమైన రుగ్మత వల్ల రక్తంలోని ఎర్రకణాలు బిరుసెక్కి రక్తనాళాలలో 'గుట్టలుగా' పేరుకొనిపోయి శరీరంలో ప్రాణవాయువు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల వివిధ శరీర భాగాలలో కలిగే తీవ్రమైన నొప్పిని 'సికిల్‌సెల్ క్రైసిస్'గా పేర్కొంటారు.

ఇప్పటిక అందుబాటులో వున్న చికిత్సా విధానాన్ని అనుసరించి సికిల్‌సెల్ అనీమియా నుంచి ఉపశమనం కోసం నొప్పిని నివారించే పెయిన్ కిల్లర్స్, ఇంకా దెబ్బతిన్న ఎర్రకణాల స్థానంలో మళ్ళీ మామూలు వాటిని ప్రవేశ పెట్టే రక్త మార్పిడి ప్రక్రియ లాంటి వాటిని వినియోగిస్తున్నారు.

ఇలా వుండగా ఇటీవల హార్వర్డ్, జాన్స్ హాప్కిన్స్ మెడికల్ స్కూల్స్ పరిశోధకులు బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో వినియోగించే 'హైడ్రోజా రియా' ఔషధాన్ని ముగ్గురు 'సికిల్‌సెల్ అనీమియా' రోగులకు ప్రయోగాత్మకంగా ఇచ్చినప్పుడు ఆ ముగ్గురు రోగులకూ పూర్తి ఉపశమనం కలిగినట్టు 'ది న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్'లో ప్రచురితమైన ఒక నివేదిక వెల్లడించింది.

"అడ్డి లేదన్న సంగతి ఎవడికన్నా చెప్పావా? హూ... నిజం చెప్పు గడ్డిం పాడు" అతనే మళ్ళీ.

పెదవి, చిట్లి నోటంట నాకు మాటలు రావటంలేదు. నరనరాల్లో నరకయాతన మొదలయ్యి ఉధృతమౌతుంది. 'లేదు చెప్పలేదు' అన్నట్లుగా తల అడ్డంగా ఊపాను. అందుకు సాక్ష్యంగా నా కన్నీళ్ళు ఉరుకుతున్నాయి.

"గురూ! ఈడి మీద మన సెయ్యి సేసుకున్నాం గనుగ ఈడు లేపన్నా ఆల్లో నిజం చెప్పక మానడు" ఎవరో అన్నారు.

అంతే... పార్టీ పెద్ద నా ముక్కుపుటాలని గట్టిగా తన చెత్తో మూసేసాడు.

ఆ తర్వాత ఏం జరిగింది?

నాకు ఊపిరి సలపటం లేదు. జుగుప్సాకరమైన ఆ క్షోభకి నరాలు చిట్లిపోయిన భావన. కాళ్ళు చేతులూ తన్నుకోకుండా అటిద్దరు ఇటిద్దరు గట్టిగా పట్టుకున్నారు. నోట్లో గుడ్డ కుక్కారు. నా కళ్ళలోని కన్నీటితో కూడుకున్న అభ్యర్థన ఆ కాముందుల్ని కదలించలేక పోయింది.

అదే సమయంలో వరుసగా నాలుగు జీపులు మావైపే రావటంతో నన్ను అక్కడే వదిలేసి అందరూ పరుగులిశారు.

నాలుగు జీపులూ నా ముందర ఆగాయి. అందులోంచి మనుషులు గబగబా దిగారు.

"మన కేన్యాసింగు కుర్రోడు...నీళ్ళు పట్రండి" ఎవరో అరిచారు.

"నీళ్ళెక్కడుంటాయి. నాటుసారా పేకట్టుంది" అంటూ సారా నా గొంతులో పోసారు. తరువాత నాకేం జరిగిందీ గుర్తు లేదు.

గుర్తొచ్చి చూసేసరికి నామీద పడి ఎవ్వరో ఏడుస్తున్నారు. కళ్ళు మసకగా ఉన్నాయి. దానికి తోడు కనురెప్పలు ఎత్తటానికయినా శక్తి చాలటం లేదు. ఆ గొంతు...ఆ గొంతు మాత్రం చెవిని సోకింది. నాకు జన్మనిచ్చిన తల్లి. ఆ పిచ్చి తల్లి....నా వెర్రి అమ్మ...లబోదిబోమని గుండెలు బాదుకుని మరీ ఏడుస్తోంది.

కాసేపటికి కళ్ళు నెమ్మదిగా తెరచి చూస్తే లీలగా కన్పిస్తోంది. నన్ను బండి మీద ఊరేగిస్తున్నారు. జనం తండోప తండాలుగా బారులు తీసుకొని ఉన్నారు. మైకుల్లో నా పేరే చెపుతున్నారు. అటువేపు చూసాను. నా గొంతులో సారా చుక్కలుపోసి బ్రతికించినోళ్లు నన్నెవరగా వాడుకుంటున్నారు.

"ఒరే ఆ ముసలిదాని ముష్టిగోల ఆపమను. లేపోతే దాన్నిక్కడి నుండి ఈడ్చెయ్యండిరా" మైక్ మౌత్ పీసు మూసి చెపుతున్నాడొకడు.

"మా పార్టీవోడు....మా మంచోడు... అలాటోడ్ని పొట్టనపెట్టుకున్న వోళ్ళు బాగు పడరు. ఆలీ ఎలక్షన్లో ఓడిపోతారని భయంతోనే...." ఏదేదో అరుస్తున్నాడు. నాకవేదీ వినిపించడంలేదు అమ్మ ఏడుపు... ఏడుపొక్కటే వినిపిస్తోంది.

"ఒరే బాబు ఎంత రకతం పోతుంది. ఎన్ని దెబ్బలు.. ఓరినాయనో నా బిడ్డను ఊరేగించి వల్లకాడుకు తీసుకెళ్లొద్దు. ఏదన్నా ఆసుపత్రికి తీసుకెళ్ళండి. డాక్టర్ బాపుని పిలవండి. నా బిడ్డను బతికించండి" అమ్మ ఆర్తనాదం వాళ్లకు అడ్డు పడిందేమో మరి "....రా అమ్మ రా...." అంటూ నలుగురైదుగురు పైకి అంటూనే నా తల్లిని ఈడ్చుకుపోతున్నారు. ఆ దృశ్యం చూసి కదలలేని స్థితిలో జీవచ్ఛవంలా నేనూ ఎంత క్షోభననుభవించానో గానీ.... ఆ షాక్‌కి నే మళ్ళీ స్పృహ కోల్పోయాను. ఆ తరువాత ఏం జరిగిందో నాకు తెలీదు. ●